# కోదండయ్యగారి కోపం

పెండ్యాల సుబ్రహ్మణ్యశాస్త్రి

మాకు కోదండయ్యగారని ఇంగ్లీషు మాష్టారు వుండేవారు. మేము ఆయనదగ్గరే ఇంగ్లీషు ప్రయివేటు కూడా చదివేవాళ్ళం. ఆయనగారి ధర్మపత్ని పేరు ''సత్యవతి'' గారు. మహా గయ్యాళిమనిషి. ఆమె ఎదురు పడినప్పుడు తప్ప మా కోదండయ్యగారు ఎప్పుడూ శాంతంగా వుండరు. అంటే ఆయన, తన సహజాకారంకాక యింకా రెండాకారాలు ధరిస్తారు. మొదటిది శాంతాకారం, రెండవది రౌద్రాకారం. సత్యవతమ్మగారు యెదురుగా వున్నప్పుడుమాత్రం ఆయన శాంతాకారం తప్ప మరియే యితర ఆకారం, ధరించడానికీ వీలుండదు. సత్యవతమ్మగారు కాకుండా తన శిష్యు లెవరన్నా ఎదురుగావుంటే, తీవ్ర రౌద్రాకారం ధరిస్తారనడంలో సందేహం లేదు. ఇహ, శిష్యులుగాని, సత్యవతమ్మగారుగాని, మరి యెవరు లేనప్పుడు తన సహజాకారం ధరించేవారు.

సత్యవతమ్మగారినిగురించి చెప్పాలంటే చాలా వుంది. పారిజాతాపహరణ కథా సందర్భంలో సత్యభామ కృష్ణమూర్తిని దయా దాక్షిణ్యాలు లేకుండా యేవిధంగా తన్నిందో, అదేవిధంగా మన సత్యవతమ్మగారు కూడా కోదండయ్యగారిని కొన్నికొన్ని సందర్భాలలో "అంతపనీ చెయ్యటానికి వెనుదీయదు" అన్నట్లుగా ప్రవర్తించేది. కలక్టరుగారు, జవానుకి ఆర్డరు వేసినట్లుగా కోదండయ్యగారినీ ఆజ్ఞాపిస్తుండేది. పాపం! కోదండయ్యగారు నోరెత్తితే ఒట్టు! లేకపోతే ఆరోజున ఆయనకి చెయ్యి కాల్చుకోక తప్పదు. ఆయింట్లో సత్యవతమ్మగారి మాటకు తిరుగులేదు.

సత్యవతమ్మగారు, కోదండయ్యగారినే కాదు, ఆ యింటికి వచ్చిన ప్రతి పెద్దమనిషినీ అట్లాగే 'పూజిస్తుంద' (మాతో సహా) అందుచేత, ఆ సత్యవతమ్మగారికి భయపడి, ఆయింటికి బంధువు లనేవాళ్లు, ఎవరన్నా వున్నా, రారు. ఎన్నాళ్లు



ఒకనాడు, మా కోదండయ్యగారికిష్టమైన బెండకాయలు ఒకవీశడు తీసుకువెళ్లి ఇచ్చేను.

# ★ కోదండయ్యగారి కాపురం ★

చూసినా ఆ రెండే రెండు జీవాలు, ఆయింట్లో.

సత్యవతమ్మగారు చెప్పినట్లు మేముకూడా తప్పకుండా చేస్తాము. ఆవిడగారు చెప్పినట్లు చేయటం మాకు యిష్టమే. ఎందుచేత నంటా రేమో? ఆవిడగారు చెప్పినట్లల్లా చేస్తూ కూర్చుంటే కొంతలో కొంతగానైనా పైను కలిసి వస్తుంది, ప్రయివేటు తెప్పించుకోటానికి. పైగా సత్యవతమ్మగారు చెప్పిన పని చేస్తున్నాము గనక, కోదండయ్యగారు మమ్మల్ని యేమీ అనలేక పోయేవారు.

ఒకనాడు, మా కోదండయ్యగారి కిష్టమైన బెండకాయలు ఒక వీశెడు, (మాదొడ్లో కాసినవిలెండి) తీసుకు వెళ్ళి యిచ్చాను. ఆ మర్నాడే మా రఘుకూడ ఒక అరడజను పొట్లకాయలు (అవి అంటే సత్యవతమ్మగారికి చాల యిష్టం) తీసుకు వెళ్ళి యిచ్చాడు. ఇక ఆరోజున సత్యవతమ్మగారు, రఘుని ములగచెట్టెక్కించేసింది. నన్నుకూడ కోదండయ్యగారు ఆవిధంగానే పొగిడే వాడేగాని, సత్యవతమ్మగారువచ్చి యెక్కడ మీద పడుతుందోనని భూరుకున్నాడు. అంతటితో పూరుకోక, ఆరోజు మొదలుకొని ప్రతి రోజూ రఘుని పొట్లకాయలు తెమ్మనీ, నన్ను బెండకాయలు తెమ్మనీ వేపుకుతినేవారు, యిద్దరూ కలిసి. ఇక చివరకు విసుగెత్తిపోయి నేను "యేమిచేద్దామా?" అని ఆలోచించాను.

ఆ మర్నాడు బెండకాయల మూటా, పొట్లకాయల మూటా తీసుకువెళ్ళి అక్కడపెట్టి "యివిగో నండీ! కూరగాయలు" అని చెప్పి రఘు యివతలకువచ్చేశాడు. అదేమి చిత్రమోగాని ఆనాటినుంచీ కోదండయ్యగారు మమ్మల్ని బెండకాయ లడిగితే వొట్టు.

అసలు సంగతేమిటని రఘుని అడిగితే ఆ మూటల్తో కూరగాయలతోబాటు రెండు "చేవలు"కూడా పెట్టి వచ్చానని చెప్పాడు. సరే - కూరగాయల బాధ వదిలిపోయింది గదా అని సంతోషించాను.

ఇంకొకనాడు, అంటే యింకొక వారం రోజులకి నెల ఆఖరవుతుందనంగా సత్యవతమ్మగారు మా అందరివద్దరా జీతాలు వసూలు చేసింది. అంతకుముందురోజే ఆవిడ కోదండయ్యగారితో తనకొకమంచి చీరె తెమ్మని పోట్లాడుతూవుండటం మేమందరం విన్నాము. కోదండయ్యగారు "యింకొక వారం రోజుల్లో జీతాలు వస్తాయి, అప్పుడు తప్పకుండా కొంటా"నని చెపుతున్నాడు. కాని సత్యవతమ్మగారు మాత్రం యివేమీ వినిపించుకోకుండా "అయితే యివ్వాళ నేను వంట చెయ్యను. నువ్వే చేసుకో" అని దుప్పటి ముసుగు పెట్టింది. పాపం! కోదండయ్యగారు వంట చేసుకుంటుంటే, సందు చూసుకొని మేమంతా ఇళ్లకు వుడాయించాము. దాన్నిబట్టి యిప్పుడే జీతం వసూలు చెయ్యడం చీర కొనుక్కోటానికే ననుకుని మా జీతాలు పట్టుకెళ్ళి ఆమెగారి కిచ్చేశాము.

ఆనాడు మా కోదండయ్యగారి

(56-వ పేజీ చూడండి)


కేసరి రత్నత్రయము

**లోధ్ర**

గర్భాశయ రోగ నివారిణి

స్త్రీలకు గలుగు ఋతుశూలం, బహిష్టు కాకుండుట, అకాల బహిష్టు, మైల జాస్తిగాను తక్కువగాను పోవుట, కుసుమ రోగము, సంతానహీనత, రక్తహీనత, మలబద్ధము, గూతికొవాతము, కీళ్ళ నొప్పులు, ఆరికాళ్లు, అరచేతులు మంట మొదలగు స్త్రీ మర్మ వ్యాధులను కుదుర్చును లోధ్ర స్త్రీలపాలిటి వరప్రసాదము, కల్పవృక్షము, కామధేనువు, కొంగు బంగారము, రత్నఖచిత యాభరణము, సర్వాభీష్ట ప్రదాయినియని వాడినవారు పలువిధములుగ స్తోత్రము చేయుచున్నారు.

**అమృత**

రక్తశుద్ధి ద్రావకము

ఇది రక్తహీనత, మలబద్ధము, అజీర్ణము, కీళ్ల నొప్పులు, సోమరితనము, మేహ వ్రణములు, సుఖసంకటములు, నిస్సత్తువ, కడుపులోమంట మొదలగు వ్యాధులను నివారించి శరీరమునకు కాంతిని ముఖమునకు తేజస్సును యిచ్చును. ఈ మేలైన యౌషధమువలన యెందరో యారోగ్యవంతులైనారు.

**అర్క**

సర్వజ్వర నివారిణి

అహార, విహారములందు దోషంబుల వలన ఆమాశయమునందు క్రిములుపుట్టి దేహ మెలువిధములైన జ్వరములు పంభవించుచున్నవి. వాతజ్వరము, పిత్తజ్వరము, శ్లేష్మజ్వరము, సన్నిపాతజ్వరము మరి యితర విషమజ్వరములను, కడుపులోప్లీహమును జ్వరాద్దులను కుదుర్చును. ఈ ఔషధమును ఏసిద్దలకుగూడా యివ్వవచ్చును.

**కేసరి కుటీరం లిమిటెడ్**

రాయపేట : మద్రాసు-14

తెనుగుజిల్లాలకు, నైజాముకు ఏజంట్లు.

శ్రీ సీతారాం జనరల్ స్టోర్సు

బెజవాడ. సికిందాబాదు.

## ★ మనిషిలో మనిషి ★

క్రింద నిల్చున్న ఆ యిద్దరు పెద్దమనుష్యులూ ఒంట్లో రక్తం గడ్డకట్టినట్లుగా స్తంభించిపోయినారు. ఆ ముఖవైఖరిని ఒక్కక్షణమే చూచారు. ఎందుచేతనంటే, కిటికీరెక్కలు వెంటనే క్రిందికి దిగిపోయినాయి. కాని, ఆక్షణమాత్రవీక్షణమే చాలు. వారిద్దరూ ఆ పెరటి ఆవరణలోనుంచి, నోటివెంట మళ్ళీ మాట లేకుండా, బయటికి వెళ్ళిపోయినారు. ఆ సందులోనుంచికూడా మౌనంగానే నడిచారు. ప్రక్కనున్న ఒక పెద్ద రహదారీమీదకు వచ్చారు. ఆదివారం అయినప్పటికీ ఆ రహదారీమీద అక్కడక్కడ జనసంచారం ఉంది. అప్పుడు అట్టర్సన్ చిట్టచివరకు ఒక్కసారి తన సహచరునివంక కన్నెత్తి చూచాడు. ఉభయుల ముఖాలూ తెల్లబోయినట్లున్నాయి. వారి కళ్ళల్లోని నిర్ఘాంత భయభ్రాంతి ఏదో బదులు జవాబు చెప్పినట్లుగా ఉంది.

"భగవత్కటాక్షం! భగవత్కటాక్షం!" అన్నాడు అట్టర్సను.

ఎన్ఫీల్డ్ చాలా ఆదుర్దాగా తల పంకించి మరల మౌనముద్రాంకితుడై ముందుకు నడచెను. ★

## ★ కోదండయ్యగారి కాపురం ★

(36-వ పేజీ తరువాయి)

కొక వుత్తరం రాశాను. అందులో యీవిధంగా వుంది:—

"మాష్టారూ! ఈ నెల మీ ప్రయివేటు పిల్లలజీతాలు మీకు చేరవు.— మీ శ్రేయోభిలాషి" ఈ వుత్తరం స్కూలు అడ్రసుకు వ్రాశాను. ఆ మర్నాటినుంచీ మా కోదండయ్యగారు కొంచెం దిగులుగా వున్నట్లు కన్పించాడు. మన వుత్తరం పని చేసిందిరా అనుకున్నాను.

ఫస్టు తారీఖు వచ్చింది. "ఒరేయ్! మీ జీతాలు యింకా తీసుకురాలేదేంరా?" అని అడిగారు. అసలు సంగతి చెప్పకుండా మేము అనుకున్నప్రకారం "ఇచ్చేశాంగదండీ!" అన్నాము.

"ఎప్పుడూ?... ఈ నెలదిరా!"

"అవునండి! మొన్న 23-వ తారీఖున యిచ్చాంగదండీ,"

ఈవిధంగా మేము దబాయించడం మొదలుపెట్టేసరికి ఆయన పేముబెత్తం తీసికొని, "జీతాలు యెగవేద్దామని చూస్తున్నారటరా" అని కొట్టబోయారు. నేను సొట్టిగా ఏడుపు మొదలుపెట్టాను. ఇంతలో సత్యవతమ్మగారు గబగబా యివతలకి వచ్చింది. కోదండయ్యగారి చేతిలో బెత్తం కింద పడిపోయింది. ఆమె కట్టుకున్న కొత్తచీరె చూసి ఆయన ఆశ్చర్యపోయాడు.

"ఏమిటి! వీడు యేడుస్తున్నాడెందుకు?" అని ఆవిడ నన్ను చూపెంచి అడిగింది

"కాదే, ఈ నెలజీతంతో నీకు చీరెకొందామనుకుంటే వీళ్ళందరూ కలిసి జీతం యివ్వనంటున్నారే!"

"వాళ్ళజీతం మొన్ననే యిచ్చేశారులే."

"నువ్వు తీసుకున్నావా?..."ఏదీ యిలా యివ్వు! ఆ డబ్బు పెట్టి చీర తీసుకొస్తాను."

"ఇదుగో" అని కొత్తచీర చూపింది సత్యవతమ్మగారు.

"మిగతాడబ్బేదీ?"

"ఇంకెక్కడ మిగిలిందీ? చీరె కొనేస్తే!"

"ఆఁ! డబ్భై రూపాయల చీర కొన్నావా?" అని అడుగుతూనే మూర్ఛపోయారు కోదండయ్యగారు.

"ఏం, కొంటే? నీ తాతగాడి ముల్లేమయినా పెట్టానా?" కొంచెం కాస్త్రాకారం దాల్చింది.

ఇంకా మాట్లాడితే "అంతపనీ చేస్తుందేమో." అనుకున్నాడు గావల్ను, కోదండయ్యగారు, మళ్ళీ నోరెత్తితే వొట్టు. ★

## ★ అనుప్రాస ★

(23-వ పేజీ తరువాయి)

కొంత తేరుకుని మళ్ళీ అన్నాడు.

"మోహిని నావగారే పాపం. కొడుకు పెళ్ళి చూసికొనే ఇది లేదు"—వినగానే షాక్ తిన్నట్లు అయ్యారు. నోటమాట లేక నీరు కారిపోయారు. ఆ విషయాన్ని గూర్చి చాలాసేపు వాళ్ళు ఆలోచించి సానుభూతితో నిట్టూర్పులు విడిచారు. "ఆయన ఇవాళ కాకపోతే ఎప్పుడో ఒకప్పుడు పోయేవాడే! పిల్లపెళ్ళి అయ్యాక పోతే అది 'పిల్ల పాదమహిమ' అని లోకులు పిల్లని నోళ్ళలో వేసికొంగురు. కాస్త ఆలస్యమౌతుంది అయితేం ఇదీ ఓ మంచికే అయింది" అని మనసులో కొంత సంతోషించింది మోహిని తల్లి

కట్నం మోజులో మేనరికాన్ని, కాదని భార్యతో పోట్లాడి విశ్వపతిగారి మోహినిని కొడుక్కి నిశ్చయంచేసి తనువు చాలించిన ఆ గజెటెడ్ ఆఫీసరుగారి గౌరవం నిలబడుతుందో; పెళ్ళికొడుకు తల్లితో ఏకీభవించి ఇంత జరిగాకకూడ, మేనరికాన్నే వర్తిస్తాడో ఏం చెప్పగలం! ఇక ఏం చెప్పినా రచయిత ఇరుపక్షాలవారికీ చాలా అన్యాయం చేసినవాడౌతాడు. ★

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty St, Madras